# సీజన్‌వాచ్‌తో మీరూ ఓ పౌర శాస్త్రవేత్త అవండి

శీతోష్ణస్థితి మార్పులను మనం ఎలా గమనించగలమో తెలుసుకోవాలనే ఆసక్తి మీకు ఉందా? ఇది మీ కిటికీ వెలుపల ఉన్న చెట్టును చూస్తున్నంత సులభం కావచ్చు!


చెట్లు కొత్త ఆకులను, పూలను, పండ్లను ఉత్పత్తి చేస్తాయి మరియు ఋతువుల ప్రకారం పాత ఆకులను తొలగిస్తాయి. ఆకులు, పువ్వులు మరియు పండ్ల యొక్క ప్రతి దశను 'ఫినోఫేస్' అంటారు. ఈ ఫినోఫేస్‌ల సమయాన్ని గమనిస్తే వాతావరణ మార్పుల కారణంగా మారుతున్న ఋతువుల ప్రభావం గురించి మనకు తెలియజేయవచ్చు.

సీజన్‌వాచ్‌తో చెట్ల ద్వారా వాతావరణ మార్పులను అధ్యయనం చేయడానికి ఈ మూడు సాధారణ ప్రక్రియలను అనుసరించండి:


- నమోదు చేసుకోండి
- చెట్లను గమనించండి
- ఆప్ లోకి అప్లోడ్ చేయండి

## చెట్టును ఎలా గమనించాలి?

1. సీజన్‌వాచ్ ఆండ్రాయిడ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి లేదా www.seasonwatch.inకి వెళ్లి మీరే నమోదు చేసుకోండి.



2. సీజన్‌వాచ్ జాతుల జాబితా నుండి చెట్టును ఎంచుకోండి. ఈ చెట్టుకు పువ్వులు మరియు పండ్లను ఉత్పత్తి చేయడానికి తగినంత వయస్సు ఉండాలి.



3. వార పరిశీలన - 'regular' సెక్షన్లో, చెట్టుకు దాని జాతి, ఖచ్చిత స్థానాన్ని జోడించడం ద్వారా నమోదు చేయండి. దీనికి మారుపేరు ఇవ్వండి మరియు ఇతర ఐచ్ఛిక వివరాలను జోడించండి. ప్రతి వారానికి ఒకసారి ఈ చెట్టుపై పరిశీలనలను జోడించండి.




4. సాధారణ పరిశీలన - 'casual' విభాగంలో 'eye' బటన్‌పై నొక్కండి, చెట్టు జాతిని ఎంచుకొని, ఖచ్చిత స్థానాన్ని జోడించి, ఒకసారి క్షుణ్ణముగా పరిశీలించండి.

### గమనించవలసిన ఫినోఫేసులు

| ఆకులు | పూలు | పండ్లు |
|---|---|---|
| లేత ముదురు ముసలి | మొగ్గ, విచ్చు | పచ్చి, పండు, ఎండు |

## ఫినోఫేసుల నమోదు



**None:** ఫెనోఫేస్ లేదు

**Few:** ఒక సెక్షనులో ఫెనోఫేస్ ఉన్నది

**Many:** రెండు లేదా మూడు సెక్షన్లలో ఫెనోఫేస్ ఉన్నది

SeasonWatch Android App

SeasonWatch Linktree

Translation by Arun Vasireddy

సీజన్‌వాచ్ చెట్లు

దేవకాంచనము - *Bauhinia purpurea*
బూరుగు దూది చెట్టు - *Bombax ceiba*
కొబ్బరి - *Cocos nucifera*
కృష్ణచూరి - *Delonix regia*
పెద్ద అశోక - *Monoon longifolium*
ఆఫ్రికా టులిప్ - *Spathodea campanulata*
ఆకాశమల్లి - *Millingtonia hortensis*
కానుగ - *Pongamia pinnata*
దిరిశెన - *Albizia lebbeck*
కొండచింత - *Peltophorum pterocarpum*
టేకు - *Tectona grandis*
రేల - *Cassia fistula*
సంపెంగ - *Magnolia champaca*
నిద్రగన్నేరు - *Albizia saman*
రోజీ ట్రంపెట్ - *Tabebuia rosea*
జకరంద - *Jacaranda mimosifolia*
గంగరావి - *Thespesia populnea*
టెన్నిస్ బంతి చెట్టు - *Parkia biglandulosa*
రాణి పూల చెట్టు - *Lagerstroemia speciosa*
బంగారు ట్రంపెట్ - *Tabebuia aurea*
వేప - *Azadirachta indica*

బాటిల్ బ్రష్ - *Callistemon viminalis*
మారేడు - *Aegle marmelos*
సప్తపర్ణి - *Alstonia scholaris*
మర్రి - *Ficus benghalensis*
మేడి - *Ficus racemosa*
రావి - *Ficus religiosa*
పనస - *Artocarpus heterophyllus*
ఏరువాక - *Gliricidia sepium*
బ్రహ్మదండము - *Kigelia africana*
నెమలినార - *Holoptelea integrifolia*
లాంటానా - *Lantana camara*
మామిడి - *Mangifera indica*
సపోటా - *Manilkara zapota*
తురకవేప - *Melia azedarach*
గోరింట - *Lawsonia inermis*
పొగడ - *Mimusops elengi*
మునగ - *Moringa oleifera*
నక్కరేగు - *Muntingia calabura*
మల్బరీ - *Morus alba*
కర్రివేపాకు - *Murraya koenigii*
కదంబము - *Neolamarckia cadamba*

దూలగుండ - *Nerium oleander*
పెద్ద ఉసిరి - *Phyllanthus emblica*
సీమచింత - *Pithecellobium dulce*
ఎర్ర దేవగన్నేరు - *Plumeria rubra*
జామ - *Psidium guajava*
దానిమ్మ - *Punica granatum*
చందనము - *Santalum album*
చిన్న అశోక - *Saraca asoca*
అడవిబాదాం - *Sterculia foetida*
ఈత - *Phoenix sylvestris*
నేరేడు - *Syzygium cumini*
చింత - *Tamarindus indica*
ఇండియా బాదాం - *Terminalia catappa*
సిస్సూ - *Dalbergia sissoo*
రేగు - *Ziziphus mauritiana*
వావిలి - *Vitex negundo*
నల్లతుమ్మ - *Acacia nilotica*
గన్నేరు - *Cascabela thevetia*
నందివర్ధనం - *Tabernaemontana divaricata*
బొగ్గు చెట్టు - *Trema orientalis*
విస్తర్ల చెట్టు - *Pterospermum acerifolium*

All species on www.seasonwatch.in > Explore > Species